keratam.in www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 24, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## అట్టహాసంగా ముగ్ధ షోరూం
# ప్రారంభం
### హాజరైన ప్రముఖ సినీనటి హనీరోజ్..

(ఖమ్మం ప్రతినిధి-కెరటం న్యూస్)





ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీ నటి హనీరోజ్ అట్టహాసంగా ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులో దేవాలయాన్ని పోలిన అద్భుతమైన షోరూం నిర్మాణం అతివలు మెచ్చేలా ప్రత్యేక పట్టు చీరల షాపింగ్ మాల్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. నాలుగు రాష్ట్రాల్లో 23 బ్రాంచీలతో విరాజిల్లుతున్న పట్టుచీరల వస్త్ర ప్రపంచం 24వ బ్రాంచ్ ఖమ్మంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రఖ్యాతిగాంచిన ఫ్యాషన్ డిజైనర్, యంగ్ అండ్ డైనమిక్ మిగతా 2లో..



## బీఆర్ఎస్ పటిష్ఠతకు సమైక్యంగా
# శ్రమిద్దాం..

- ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు
- సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసికెళ్లాలి : ఎమ్మెల్యే రాములు నాయక్..
- ఎవరూ పార్టీకి అతీతులు కారు : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కొణిజర్ల మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ మరియు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు మరియు ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మిగతా 2లో..



## తోట పవన్‌ను పరామర్శించిన
# భట్టి విక్రమార్క

2 లో

- బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే
- దాడి చేసిన నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి



## ఉపాధి హామీ లక్ష్యాలు
# వందశాతం పూర్తి చేయాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

2వ పేజీలో..

## చివరి ఆయకట్టు వరకు
# సాగు నీరందాలి
### ఇందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి: కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

చివరి ఆయకట్టుకు సాగు నీరు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మిగతా 2లో..



# అట్టహాసంగా ముగ్ధ షోరూం ప్రారంభం



(మొదటిపేజీ తరువాయి..)

ఎంట్రపెన్యూర్‌గా పేరుగాంచిన శశి వంగపల్లికి చెందిన 'ముగ్ధ' షాపింగ్ మాల్(పట్టు చీరల షోరూం) ఖమ్మం గుమ్మంలో అట్టహాసంగా ప్రారంభం కావడం విశేషం. వినూత్న రీతిలో అచ్చం దేవాలయాన్ని తలపించేలా రూపుదిద్దుకున్న ముగ్ధ షాపింగ్ మాల్ ఖమ్మం పట్టణ ప్రజలను మంత్ర ముగ్ధులను చేస్తోంది. శశివంగపల్లి తో పాటుగా ప్రముఖ సినీ నటి హనీరోజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సినీ నటి హనీ రోజ్ మాటాడుతూ.. 24వ బ్రాంచ్ ముగ్ధ షాపింగ్ మాల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని, మహిళల మనసు దోచే వస్త్రాలు అత్యంత తక్కువ ధరల్లో లభించడం విశేషం అన్నారు. మహిళల అభిరుచులకు అనుగుణంగా వేలాది రకాల డిజైన్లతో రూపొందించిన వస్త్రాలు ఖమ్మం ప్రజల ముంగిటకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకురాలు ప్రముఖ ఫ్యాషన్ డిజ్కెనర్ శశి వంగపల్లి మాట్లాడుతూ... నాలుగు రాష్ట్రాలలో వ్యాప్తి చెంది 24వ బ్రాంచ్ ను ఖమ్మంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మహిళా మణుల అభిరుచులకు అనుగుణంగా ఈ షో రూమ్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. వీర సింహారెడ్డి సినిమా హీరోయిన్ హనీ రోజ్ ని చూసేందుకు ప్రజలు బారీ గా తరలిరావడంతో షాపింగ్ మాల్ పరిసర





ప్రాంతాలు జన సందోహంగా మారింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకోలు నీరజ, సుడ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మంత్రి పువ్వాడ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరందాలి

(మొదటిపేజీ తరువాయి..)

నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో యాసంగి (రబీ) సీజన్ లో సాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత యాసంగికి సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. నాగార్జున సాగర్ లో తగినంత నీరు ఉందని, అవసరం మేరకు నీటి సరఫరా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. హెడ్ ఎండ్ లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటి సరఫరా, పంపిణీ, ఎక్కడ జరుగుతుంది, దేనికి వాడుతున్నారు అనే దానిపై ఆయా నీటిపారుదల అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. డిమాండ్ ఉన్న చోట సవరింపులు చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, వారి వారి పరిధిలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ, చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సన్నద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేవని, పగటి పూట విద్యుత్ సరఫరా పూర్తిగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఏ పంటకు ఏ దశలో నీరు అవసరమో అంతే వాడాలని, ఎక్కువ నీటితో జరిగే నష్టం గురించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# తోట పవన్‌ను పరామర్శించిన భట్టి విక్రమార్క

(హైదరాబాద్ బ్యూరో-కెరటం న్యూస్) : బిఆర్ఎస్ కార్యకర్తల దాడిలో గాయాలపాలై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ ను గురువారం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభక్ష నేత భట్టి విక్రమార్క మల్లు గారు పరామర్శించారు. అపోలో ఆసుపత్రి వైద్యులను అడిగి పవన్ ఆరోగ్య పరిస్థితిల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న పవన్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆసుపత్రి బయట ఉన్న మీడియాతో భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవడానికి హక్కు ఉన్న ఈ దేశంలో అరాచకానికి పాల్పడి రాక్షసంగా యూత్ కాంగ్రెస్ నాయకుడి పై టీఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాల్సిందేనని అన్నారు. పవన్ పై జరిగిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఈ దాడి వెనుక ఎంతటి పెద్దవారు ఉన్నా చట్టాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ను డిమాండ్ చేశారు. ప్రజల మాన, ధన, ప్రాణాలను కాపాడడానికే ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఇలాంటి దాడులు జరిగినప్పుడు ప్రభుత్వం వైఫల్యం చెందితే ప్రజలు తిరగబడతారని అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఈ ఘటనలో ప్రభుత్వము పోలీసులు పారదర్శకంగా వ్యవహరించి తోట పవన్ పై దాడి చేసిన నిందితులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసానారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలు వందశాతం పూర్తి చేయాలి

## కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఉపాధిహామీ పథకం అమలు లక్ష్యాలను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంపిడివో లతో ఉపాధిహామీ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 589 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 3,22,315 క్రియాశీలక ఉపాధి హామీ కూలీలున్నట్లు ఆయన అన్నారు. తగినన్ని మ్యాన్ డేస్, పనులు ఉన్నాయా చూసుకోవాలన్నారు. ప్రతి మండలంలో 30 వేల లేబర్ టర్నోవర్ జరగాలన్నారు. అధికారులు ఉదయం 7 గంటలకల్లా క్షేత్ర స్థాయిలో ఉండాలని, లేబర్ సమీకరణ, పనులు జరిగేట్లు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. డిసిసి మెటీరియల్ కాంపోనెంట్ క్రింద సిసి రోడ్లకు 3,058 లక్షలు, గ్రామ పంచాయతీ భవనాలకు 2,140 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. నర్సరీల్లో డిమాండ్ ఉన్న మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో 3,21,336 మంది వర్కర్లకు గాను 3,20,424 మందికి ఆధార్ సీడింగ్ పూర్తి చేసినట్లు, మిగిలిన వారికి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సోషల్ ఆడిట్ క్రింద 132 పేరాలకు గాను రూ. 5,47,239 లు రికవరికి గాను రూ. 81,545 లు ఇప్పటి వరకు చేసినట్లు, మిగిలిన మొత్తం రికవరికి చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం గిరి వికాసం క్రింద రూ. 877.58 లక్షలు మంజూరు కాగా, రూ. 690.50 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, డిఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, అదనపు డిఆర్డీఓ శిరీష, డివిజన్ పంచాయతీ అధికారులు పుల్లారావు, ప్రభాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పటిష్ఠతకు సమైక్యంగా శ్రమిద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

మనందరిపైనా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలను వారు కోరారు. బీఆర్ఎస్ పార్టీకి నాయకుడు, నాయకత్వం కేసీఆర్ మాత్రమేనని, పార్టీలో ఎటువంటి గ్రూపులు లేవని మన అందరిదీ ఒక్కటే గ్రూప్ అని అది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. అందరం పార్టీకి కట్టుబడి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధలంతా గ్రామాల్లోకి వెళ్ళి ప్రజల్ని రానున్న ఎన్నికలకు సిద్ధం చేయాలన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి,పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.కెసిఆర్ నాయకత్వం వల్లనే గురువారం తెలంగాణా రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు ఇన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని , రానున్న రోజుల్లో కెసిఆర్ కు మరింత అండగా నిలబడి అభివృద్ధిని మరింత చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్ని అభివృద్ధి పథకాలు పొందుతున్నామంటే కెసిఆర్ చలువేనన్నారు. కొనిజర్ల మండలం నెంబర్ వన్ పొజిషన్‌లో ఉండాలన్నారు. చిన్న చిన్న సమస్యలున్నా వాటిని అన్నదమ్ముల్లా పరిష్కరించుకొని, పార్టీని బలోపేతం చేయాలన్నారు. 90 శాతం పదవులు లభించాయని, దేశంలో ఇంత శాతం పదవులు పొందిన రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మళ్ళీ మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని స్పష్టం చేశారు.ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని అన్నారు. కేసీఆర్ సక్సెస్ లో కొణిజర్ల మండల నాయకత్వం భాగస్వామ్యం మరింతగా ఉండాలన్నారు. ఎటువంటి లేదన్నారు .పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి పార్టీపై నమ్మకం తో మనం పార్టీని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అందరూ సమిష్టిగా ఆలోచన చేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని , ఆ మార్గంలో అందరూ ముందుకు దూసుకెళ్లాలని అన్నారు. మండల స్థాయిలో, గ్రామస్థాయిలో , జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అందరం కలిసి మెలిసి సమైక్యంగా ముందుకు నడిచి రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు.ఇప్పటినుంచి గ్రామస్థాయిలో సుశిక్షితులై పార్టీ అభివృద్ధికి పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. మనకు ఎటువంటి గ్రూపు లేవని , ఉన్న గ్రూపు కేసీఆర్ గ్రూపేనన్నారు. కొన్ని ఇబ్బందులు ఉన్నా అవి తాత్కాలికమేనని అన్నారు . నేను అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు.ఎప్పుడైనా నా ఇంటి ద్వారాలు ద్వారాలు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు .పార్టీ కంటే ఎవరు అతీతులు కాదని స్పష్టం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ ఎవరూ పార్టీకి అతీతులు కారని, అంతా పార్టీ డైరెక్షన్ లో నే నడవాలన్నారు. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదని, పార్టీని నష్ట పర్చాలని చూస్తే పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ అంతా కలసి కట్టుగా పని చేసిరానున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చూపించాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొణిజర్ల మండల అధ్యక్షులు చిరంజీవి, జెడ్పీటీసీ పొట్ల కవిత, మండల , గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగైదు నెలల నుండి జీతాలు రాక దుర్భరమైన జీవితాలు గడుపుతూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని గురువారం రఘునాధపాలెం మండలం ఎం డి ఓ కి రామకృష్ణ గారికి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు అనుబంధం) గురువారం) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఐదు నెలల నుండి జీతాలు రాక కుటుంబాలు జీవించడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ జిల్లా మంత్రి జోక్యం చేసుకొని వెంటనే జీతాలు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని వారి సందర్భంగా డిమాండ్, చేశారు, ఒకవైపు ఎంతో ఓర్పుతో ఉదయం నుంచి రాత్రి 7, 8, గంటల వరకు గ్రామాల్లో పారిశుధ్యం కాపాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ నిత్యం గ్రామాలలో ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించడంలో పాలకుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆరోపించారు, జిల్లా అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పంచాయతీ కార్మికులకు ఎడల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వారి గురించి పట్టించుకునే నాధుడే లేదని వారన్నారు, జిల్లా మంత్రి మండలంలో ఈ దుస్థితి ఉంటే జిల్లావ్యాప్తంగా ఎలా ఉంటుందో అధికారులు అర్థం చేసుకోవాలని వారు ఆరోపించారు, పెరిగిన ధరల వలన వచ్చే వేతనాలు సరిపోక వచ్చే జీతాలు కూడా సక్రమంగా రాక అరకొర జీవితాలతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది ఆయన అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల జీతాలు రాకపోతే వారి పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నించారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు , లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర పాలకుల గొడవల వల్ల గ్రామ పంచాయతీలకు రావలసిన ఫండ్స్ రాక వచ్చిన డబ్బులు కూడా కరెంటు బిల్లులు,ట్రాక్టర్, కిరాయిలకు, మాత్రమే కట్టాలని ప్రభుత్వాలు జీవోలు జారీ చేయడం నిత్యం ప్రజల్లో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు అర్ధాకలితో పనిచేయాలని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందని వారు అన్నారు, ఇచ్చేది రూ.8500 అవి కూడా సక్రమంగా రాకపోతే కుటుంబాలు జీవించటం కష్టంగా ఉందని ఇప్పటికైనా డిపిఓ వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించకపోతే కార్మిక వర్గం తిరుగుబాటు చేయక తప్పదని వారు అన్నారు, ఈ కార్యక్రమాలులో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు నారాయణ, రవి, నరేష్, బీమా, ప్రసాద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ అక్రమాలపై మోడీ నోరు మెదపాలి



### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మోడీ అక్రమాలపై కేంద్ర నివాసంస్థలు సిబిఐ, సెభి నోరు మెదపాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం విమానాశ్రయాలు, ఓడ రేవులు, రక్షణ శాఖ, విద్యుత్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఎటువంటి అనుభవం లేకున్నా అదానీ కి లక్షల కోట్ల రూపాయలు కాంట్రాక్టులు అప్పగించిందని ఆరోపించారు. అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా కూడా కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో అవినీతి జరిగితే తక్షణమే నాటి యూపీఏ ప్రభుత్వం ఆ సంస్థ అధినేత రామలింగరాజుపై విచారణ చేయించి శిక్ష పడేలా చేసిందని అన్నారు. కానీ నేడు మోడీ ప్రభుత్వం అక్రమార్కులకు అవినీతిపరులకు కొమ్ముగాస్తు వారిని కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రపంచ ధనికుల జాబితాలో 609వ స్థానంలో ఉన్న వ్యక్తి 2వ స్థానంలో కి ఎలా వచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ ఆస్తుల కుంభకోణంపై జాయింట్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి మోడీ ఎందుకు భయపడుతున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు, అత్యధిక నిరుద్యోగం, పాలనా పరమైన వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రభుత్వం చేస్తున్న ఎజెండాకు కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన పోరాడుతుందని అన్నారు. ఇప్పటికైనా అంబానీ, అదాని ల ఆస్తులపై సేభి, సీ బీఐ సంస్థలతో విచారణ జరిపించాలని లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లబోయిన భారతి చంద్రం, లకావత్ సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి నివాళి ఆర్పించిన బాణోత్ మదన్ లాల్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ గురువారం వైరా మున్సిపాలిటీ మరియు ముసలిమడుగు గ్రామంలో పలువురికి నివాళులర్పించారు. వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో తడికమళ్ళ వంశి రామ్ ఇటీవల కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు, గురువారం వంశీ రామ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్ నివాళి అర్పించారు. అనంతరం వంశి రామ్ కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించి ఓదార్చారు.వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో అనారోగ్యంతో తప్పేట ఏసుదాసు మరణించిన విషయం తెలుసుకొన్న మదన్ లాల్ అక్కడికి వెళ్లి ఏసుదాసు భౌతిక వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఏసుదాస్ కొడుకు రవి తో పాటు కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించి ఓదార్చారు.నివాళి అర్పించిన వారిలో చింతనిప్పు కరుణాకర్,కొత్తా వెంకటేశ్వరరావు,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, నర్వనేని నారాయణ,చింతనిప్పు శ్రీనివాస్ రావు, యంఁ్రతి గోపాలరావు,నల్లబోలు వెంకట రెడ్డి,,అదురి ప్రేమ్ కుమార్, కరుకొండ



బోస్,ప్రవీణ్,వల్లేపు రాము తదితరులు ఉన్నారు.

### వరంగల్ కెఎంసి లో విద్యార్థినీ పై ర్యాగింగ్‌కు పాల్పడ

# సీనియర్లు ను అరెస్ట్ చేయాలి



### నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి:

### ఎస్ఎఫ్ఐ: జిల్లాఅధ్యక్షుడు టి. ప్రవీణ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కళాశాలలో జూనియర్ పిజీ విద్యార్థినీపై ర్యాగింగ్ చేసి హింసించిన సీనియర్ విద్యార్థీపై ర్యాగింగ్నిరోధక చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. వరంగల్ కెఎంసి లో మొదటి సంవత్సరం పీజీ చదువుతున్న ప్రీతి అనే విద్యార్ధిని వేధింపులు గురి చేస్తూ సీనియర్ విద్యార్థీ తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడాడ్డు.తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థినీ ఆత్మహత్యయత్నం చేసిందని ఇలాంటి చర్యలకు పదే పదే పాల్పడుతున్న కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదని కనీసం హెచ్చరించే ప్రయత్నం చేయలేదని అన్నారు.నిర్లక్ష్యంగా వ్యవరించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయి.వరుసగా ఇది రాష్ట్రంలో మూడవ ఘటన అని ర్యాగింగ్ రక్కసి ఏదుర్కోనేందుకు పక్కాగా చట్టాలు అమలు చేయాలని, అవగాహన అన్ని విద్యాసంస్థలలో విద్యార్థి సంఘాలను కలుపుకుని సదస్సులు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే విద్యాసంస్థలలో విద్యార్థి సంఘ ఏన్నికలు నిర్వహించాలని ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు సతీష్ ఉపేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి ఆధార్ కార్డు లింక్ చేయటాన్ని విరమించుకోవాలి

### పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి:

### ఎస్. ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, కెరటం న్యూస్**

దేశంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీఎం పోషన్ పోర్టల్ లో తప్పకుండా ఆధార్ కార్డు అప్లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిని వెంటనే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.ప్రభుత్వ పాఠశాలలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. కనీసం సరైన భోజనం అందని కుటుంబాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలో నైన మధ్యాహ్న భోజనం చేయటానికి వెళ్తుంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకుండా పోతుంది. దానివల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది. మధ్యాహ్న భోజనం పెట్టడంతో విద్యార్థుల సఖ్య పెరిగింది. కానీ ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు నాణ్యమైన భోజనం తో పాటు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది.ఇప్పటికే అనేకమంది వారి వెళ్ళిముద్రలు, బయోమెట్రిక్ సమస్యలు వల్లన ఆధార్ జారీ కానీ వారు కూడా చాలామంది ఉన్నారు. ఈ నిర్ణయం ప్రధానంగా పేద విద్యార్థులకు నష్టదాయకంగా ఉంటుంది. కావున ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి నాగరాజు డిమాండ్ చేశారు.

# నియోజకవర్గంలో నీటి సమస్య తీర్చండి

**ఎమ్మెల్యే గారు మీఊర్లో నీటి సమస్య మీకు కనిపించడం లేదా??**

**యెర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**శామ్, ఫిబ్రవరి23(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రజలు నీటి సమస్యతో అల్లాడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే వనమా మీ సొంత ఊర్లో నీటి సమస్య మీకు కనిపించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. గురువారం పార్టీ శ్రేణుల తో కలిసి హమాలీ కాలనీలో పర్యటించి సమస్య లు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఏ ప్రాంతా నికి వెళ్ళిన ప్రజలు మంచినీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయినా పట్టించు



కునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు.కొత్తగూడెం.. పాల్వంచ నాకు రెండు కండ్లు అని చెప్పుకొనే వనమాకు పాల్వం చ పట్టణంలోని హమాలీ కాలనీలో వారం రోజులుగా మంచినీరు రాకున్నా కనిపించడం లేదని నిలదీశారు. అనంతరం వివిధ పార్టీల నుంచి బీఎస్పీలో చేరిన వారికి ఖండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యుద్ధప్రాతిపదికన కాలనీ వాసుల వేతలు తీర్చాలని, అంతర్గత రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచలాని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని తాగునీటి సమస్యపై ఈనెల 25వ తేదీన కొత్తగూడెం చిల్డర్న్ పార్క్ ఎదుట నిరసన దీక్ష చెప్పట నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దొంతుజ్ ప్రమీల, గండుమాల రమణ,రామల మరియమ్మ, పునేం మూతమ్మ, చింతలచెరువు కమల పాల్గొన్నారు.

# సేవకు చిరునామాగా దిశను నిలబెడతాం

**భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ**

**శామ్, ఫిబ్రవరి23(కెరటం ప్రతినిధి)**

సేవకు చిరునామాగా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సంస్థను నిలబెడతామని భద్రాద్రి జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నూతన అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ బివి రాజు సూచనల మేరకు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలు మహిళా సమస్యల పరిష్కారానికి దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఏర్పడిందని చెప్పారు. ఇప్పటికే దిశ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య సమస్యలు వస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుం దన్నారు. సమస్య తీవ్రతరం ఉందంటే పోలీస్ స్టేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న ఆడపిల్లలకు



అండగా ఉంటామన్నారు. ఏదైనా సమస్య వస్తే దానిని ఎలా ఎదుర్కోవాలో అనే అంశంపై అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ముమ్మరంగా సమస్యలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి మహిళా మణులను చైతన్యవంతులను చేయడం జరుగుతుందని అన్నారు. ఇటు సమస్యల పరిష్కారానికి అటు సేవా కార్యక్రమాలు చేయడానికి దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. మార్చి 8వ తేదీన జరిగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 5వ తేదీన జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు కూడా ఇస్తామని వివరించారు. సేవా కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకొని పలువురు మహిళా మణులకు సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రెసిడెంట్ కోడెమ్ సీతా కుమారి, భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ ప్రెసిడెంట్ మద్దెల అన్నపూర్ణతో పాటు డిస్టిక్ సెక్రెటరీ మాధవి లత వైస్ ప్రెసిడెంట్ పూజారి లక్ష్మి ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్వేత శ్రీ నాయుడు అశ్వాపురం మండల ప్రెసిడెంట్ స్వర్ణ అండ్ డిస్టిక్ మెంబర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 85వ ప్లినరికి ఛత్తిస్ గడ్ తరలివెళ్లిన ఖమ్మం జిల్లా నాయకులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్వాతంత్ర భారతవనికి స్వాతంత్రం సిద్ధించుటకు నాయకత్వం వహించిన ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామ్యక పెద్ద పార్టీగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ తన 85వ ప్లీనరీ సమావేశాలను చత్తీస్గడ్ రాష్ట్రంలోని రాయపూర్ నగరంలో 24,25,26 వ తేదీలలో నిర్వహించ తలపెట్టింది దీనికిగాను ఖమ్మం జిల్లా నుంచి ఏ ఐ సి సి, పీసీసీ డెలిగేట్స్ శ్రీమతి రేణుకా చౌదరి శ్రీ భట్టి విక్రమార్క మల్లు జిల్లా నగర అధ్యక్షులకు ఆహ్వానం అందిన మేరకు ఖమ్మం నగరం నుంచి బయలుదేరి వెళ్లినారు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, పీసీసీ డెలిగేట్స్ సంభాని చంద్రశేఖర్ రాయల నాగేశ్వరావు పుచ్చకాయల వీరభద్రం వడ్డే నారాయణరావు, రాందాస్ నాయక్, బైరెడ్డి మనోహర్ రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి వీధితోపాటు ఖమ్మం నగరం నుంచి కార్పొరేటర్లు సైదులు నాయక్ మరియు ముఖ్య నాయకులందరూ తరలి వెళ్లారు.



# దంగేటి శాంతికి నివాళ్లర్పించిన ఎండి.రజాక్



**శామ్, ఫిబ్రవరి23(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బోడిగుట్ట ఏరియా పరిధి. సాయి నగర్ లో నివాసం ఉంటున్న దంగేటి శంకర్ బాబు, ఆర్.సి.హెచ్.పి నందు బంకర్ చైన్మన్ గా చేయుచున్నారు, వారి సతీమణి దంగేటి శాంతి (53) వారు గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాధపడుతూ దురదృష్టవత్తు స్వర్గస్తులైనారు. వారికి ముగ్గురు కుమారులు దంగేటి శాంతి భౌతికకాయానికి ఏ.కనకరాజు, కొత్తగూడెం ఏరియా టిబిజికేస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, టిబిజికేయస్ శ్రేణులతో కలిసి వారి స్వగృహంలో వారి పార్థివ దేహానికి పూలదండ వేసి అశ్రు నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు పాటు ఈ కార్యక్రమంలో నిమ్మల రాజు, ఫిట్ కార్యదర్శిలు ఎస్కె గౌస్, ఎం.డి.సత్తార్ పాష, తాండ్ర నాగబాబు,వేజ్జాల శ్రీనివాస్, క్రాంతి కుమార్, దేవదానం, శ్రీనివాస్ ఎల్ఐసి. వినయ్, నాగరాజు, సురేష్, కవిరాజు, రెహమాన్, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్లను పంపిణీ చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, ఫిబ్రవరి23(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం, గరీబ్ పేటలోని యువకులకు బుధవారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు రెండు వాలీ బాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. కరీమ్ పాషా , సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసన బోయిన లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ బిక్షం, నర్సింగ్ ఉప్పలయ్య, గోగుల మల్లయ్య, యువ క్రీడాకారులు గోంద్రు నవీన్, మదనాల నవీన్, బైకానీ పండు, వాగ్దాని బన్ను,అఖిల్ ,బత్తుల శివ, గండమాల.వర్ధన్, తాటికాయల.చందు, పూర్ణాచారి ,దగ్గుల.శివ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం/ భద్రాద్రి కొత్తగూడెం,కెరటం న్యూస్**



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం, సత్తుపల్లిలోని వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, తిరువూరులోని రాజుపేట, ఖమ్మం నగరాల్లో జరిగిన పలు వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. చంద్రుగొండలో సారేపల్లి శేఖర్ భార్య దశదిన కర్మలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేంసూరు భీమవరంలో ఇటీవల మృతిచెందిన బోళ్ళ సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు

### భద్రాచలం నార్త్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్చార్జి ఏ ఎస్ పి వి సుచందర్



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 23 దుమ్ముగూడెం :** తపాలా పొదుపు ఖాతా మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి తపాల సేవలు అందిస్తారని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇంచార్జ్ ఏ ఎస్ పి వి సుచెందర్ అన్నారు, తపాలా పొదుపు ఖాతా మహోత్సవంలో భాగంగా దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ లో గురువారం సమావేశం నిర్వహించారు, దుమ్ముగూడెం గ్రామంలో ర్యాలీ నిర్వహించిన పోస్టల్ అధికారులు సిబ్బంది ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు పొదుపు ఖాతాల గురించి వివరించారు ప్రతి ఒక్కరు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో పొదుపు ఖాతా ఉండాలని, ఇంటి వద్దనే పోస్టల్ సేవలు అందిస్తామని తెలిపారు, ఈ నెల 20 నుండి 24 వా తేదీ వరకు దేశవ్యాప్తంగా తపాలా శాఖ పొదుపు ఖాతా మహోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు, వినియోగదారులకు న్యాయమైన సేవలు అందిస్తూ, వివిధ రకాల స్కీములు పోస్టర్ శాఖ అందిస్తున్నట్లు ప్రజలకు వివరించారు, ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖ యొక్క సేవలు వినియోగించుకోవాలని,, పోస్టల్ శాఖలో ఆన్లైన్ విధానం అమల్లోకి తీసుకు వచ్చిందని, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆన్లైన్లో రికరింగ్ డిపాజిట్ టైం డిపాజిట్ పి పి ఎఫ్ ఖాతాలో చేసుకొనే సదుపాయం కూడా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్ పి ఎం జానకి రాముడు, మెయిల్ వర్సెస్ ఆనంద గోపాల్, దుర్గాప్రసాద్, పోస్ట్ మన్ కిరణ్ , బి పి ఎం లు కోటిరెడ్డి, సాగర్, వీర రాఘవరెడ్డి, ఆదిలక్ష్మి, నీరజ, పాషా, వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### నిందితుడికి శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా.వినీత్. జి ఐపిఎస్.



**పోక్సో కేసులో నిందితుడకు 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడేవిధంగా కృషిచేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి ని అభినందిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 23 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తూరుబాక గ్రామంలో 2018వ సంవత్సరంలో 16 నెలల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడు అజ్మీరా సాయి కిరణ్ కు 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,పదివేల రూపాయల జరిమానాను విధిస్తూ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎం. శ్యామ్ శ్రీ తీర్పును వెలువరించారు. మండలంలో అప్పట్లో ఈ కేసు పెద్ద సంచలనమే రేపింది ఈ కేసు పూర్వాపరాలలోకి వెళ్తే దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో .సి ఆర్ నెం 52/2018,యు /ఎస్ 376(2)(%అ%) ఐ పి సి ,సెక్షన్ 6 ఆఫ్ పోక్సో యాక్ట్ 2012 ప్రకారం అప్పటి స్టేషన్ హౌస్ అధికారి బాలకృష్ణ కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి కేసునకు విచారణాధికారిగా అప్పటి భద్రాచలం ఏఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ఐపీఎస్ సమగ్ర దర్యాప్తును చేపట్టి కోర్టు వారికి పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించి ఛార్జ్ సీటు వేశారు నాలుగు సంవత్సరముల విచారణ అనంతరం బుధవారం కోర్టు తీర్పునిచ్చింది . ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి,దుమ్ముగూడెం సిఐ దోమల రమేష్ ని కోర్టు డ్యూటీ అధికారులు హెడ్ కానిస్టేబుల్ హరిగోపాల్,కానిస్టేబుల్ సీహెచ్.హనుమంతరావు లను గురువారం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.



## ఎయిడ్స్ నివారణపై కళాజాత విస్తృత ప్రచారం

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

సమాజంలో ఎయిడ్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో కాంపాటి శ్రీనివాస్ కళాజాత ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం ఎయిడ్స్ పై పల్లెసుద్దులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె సుద్దుల శ్రీను, కళాకారులు టి నాగేశ్వరరావు, ప్రేమ కుమారి, మేడా జ్వాలా, లింక్ వర్కర్ సౌజన్య, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో కొండముచ్చులు మృతి

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**



మండలంలోని మోటాపురం గ్రామంలో వీధి కుక్కల దాడిలో రెండు కొండముచ్చులు మృతి చెందాయి. గత కొంతకాలంగా మండలంలో వీధి కుక్కలు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ దాడులు చేస్తుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల బెడదతో ప్రజలు బయట తిరగాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ఇటీవల కుక్కలు మనుషులకే పరిమితం కాక ఇతర జంతువులపై కూడా దాడులు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనాసాగరం, కోరట్లగూడెం తదితర గ్రామాలలో గొర్రెల గుంపుపై కుక్కలు దాడి చేయడంతో పదుల సంఖ్యలో గొర్రెలు మృత్యువాత పడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వీధి కుక్కల దాడులలో మనుషులతో పాటు జంతువులు కూడా మృత్యువాత పడుతుండటం పట్ల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబా ఆశయ సాధనకు కృషి చేయాలి



### బిసిడిఎఫ్ జిల్లా కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

సామాజికవేత్త, సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ గాడ్గే బాబా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిసిడిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో బిసిడిఎఫ్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల మధ్య అసమానతలను అరికట్టాలని, అస్పృశ్యత అంటరానితనాన్ని నివారించాలని, పేదలు బడుగు బలహీన వర్గాలంతా ఐక్యంగా ఉండాలని విస్తృత ప్రచారం నిర్వహించారన్నారు. మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన సంత్ గాడ్గే బాబా సమాజంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. సంఘసంస్కరణ, ఆధ్యాత్మిక చైతన్యం, స్వచ్ఛత ఉద్యమం, కుల నిర్మూలన, పరిశుభ్రత, అంటరానితనం నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసిడిఎఫ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ దేవరశెట్టి రాము, మండల కన్వీనర్ తోగటి నాగచారి, రామవరపు నాగరాజు, పసుపులేటి శివ, పొనుగోటి ఉదయ్ కుమార్, దంతాల శ్రీను, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



### ఎంపీపీ వజ్జా రమ్య

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వజ్జా రమ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలోని రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. మారిన వాతావరణ పరిస్థితులు, ఆహార నియమాల నేపథ్యంలో చిన్నపిల్లల నుండి పండు ముదుసలి వరకు నేడు ప్రతి ఒక్కరు కంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సకాలంలో బాధితులు కంటి వెలుగు శిబిరానికి విచ్చేసి పరీక్షలు చేయించుకుని కళ్ళజోళ్లను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లూరి అనురాధ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రజిత, వజ్జా శ్రీనివాసరావు, కంటి వెలుగు శిబిరం డాక్టర్ రాధాకృష్ణ, పీహెచ్ఎన్ వాణి, హెచ్ఈఓ గోపికృష్ణ, బేబీరాణి, వార్డు మెంబర్లు తోళ్ళ బుచ్చాలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ దీపిక, గ్రామస్తులు పాల్గొన్నారు.